www.nagaranijam.com

PRGI/RNI NO: APTEL/2013/54450

**నగరనిజం**
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NNTV TELANGANA నగర నిజం

| సంపుటి : 13 | సంచిక : 261 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 10 బుధవారం, డిసెంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 261 | Rangareddy | Editor : Yela.Purushotham | 10 Wednesday , December 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad



# ఆశతో కాదు... ఆశయంతో వచ్చా... ఆశీర్వదించండి

**ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని విజ్ఞప్తి**
**కప్పపహాడ్ గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి జంగిలి శివకుమార్**

- పాలకుడిగా కాదు... సేవకుడిగా పనిచేస్తా
- గ్రామంలో కనీస సౌకర్యాలు కల్పించేందుకు కృషి
- అభివృద్ధే ధ్యేయం, ప్రజాసేవే మా లక్ష్యం
- యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తా
- పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తా

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9 ( నగరనిజం ) :** తొలిసారిగా ప్రజాసేవకు అంకితమవుదామనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని, ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కప్పపహాడ్ గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి జంగిలి శివకుమార్ గ్రామ ప్రజలను కోరారు. ఎన్నికల్లో తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజల సమస్యలు తీరుస్థానని హామీ ఇచ్చారు. ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జంగిలి శివకుమార్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని కప్పపహాడ్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముంగిటకు వస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మొదటిసారిగా ఎన్నికల బరిలో నిలుస్తున్నానని, గ్రామస్థుల మద్దతుతో కూడగట్టుకొని ప్రజల సహకారంతో నామినేషన్ వేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు తాము నిరంతరం అందుబాటులో ఉంటూ సైనికుడిలా సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. యువతకు






ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్య, వైద్యం ఉపాధి రంగాల్లో యువతకు సహాయం చేస్తూ ముందుకు వెళ్తానని చెప్పారు. యువతకు అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. గ్రామ ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉండి సేవలను అందిస్తానని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడతానని అన్నారు. గ్రామం కోసం, గ్రామాభివృద్ధి కోసం శ్రమించే నాయకుడిగా సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామంలో ప్రత్యేకంగా వాడవాడలా, గల్లిగల్లిలో కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామానికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. అంగన్వాడి భవన నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలను మోడల్ స్కూల్ గా అభివృద్ధి చేసి, గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు, యువకులకు క్రీడలు, వృత్తివిద్య కోర్సుల్లో శిక్షణ ఇప్పిస్తానన్నారు.

# స్వరాష్ట్రంలో జిల్లా ప్రజల ఆకాంక్షలు నెరవేరాలి





- **రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**
- **జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం**
- **జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి ఆవిష్కరణ**

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9 ( నగరనిజం ) : స్వరాష్ట్రంలో జిల్లా ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ (కలెక్టరేట్) ఆవరణలో తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో నూతనంగా నెలకొల్పిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... స్వరాష్ట్రంలో జిల్లా ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కలెక్టర్ అన్నారు. మలి విడత తెలంగాణ ఉద్యమంలో వివిధ వర్గాల ప్రజల తో పాటు ప్రభుత్వ ఉద్యోగులు కూడా మమేకమయ్యారని గుర్తు చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉంటూ అధికారులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఫలాలను ప్రజలకు అందేలా చూడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కూడా అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళికి లోబడి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం అమరవీరుల కుటుంబాలు నీల దినేష్ చంద్ర, ఏన్నెల్ల శేఖర్ రెడ్డి, కాకి కుమార్ మరియు సాంస్కృతి కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందరావు, డిపిఓ సురేష్ మోహన్, కలెక్టరేట్ రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# '10' వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- **అభివృద్దే ధ్యేయం, ప్రజాసేవే మా లక్ష్యం**
- **రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి**
- **గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి**
- **మేడిపల్లి 10వ వార్డు మెంబర్ అభ్యర్థి**



**కలకొండ పద్మ - బీరప్ప**

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9 ( నగరనిజం ) :** ఐదేళ్ల కాలంలో 10వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని నక్కర్థ మేడిపల్లి గ్రామ 10వ వార్డు మెంబర్ అభ్యర్థి కలకొండ పద్మ - బీరప్ప అన్నారు. యాచారం మండలం నక్కర్త మేడిపల్లి గ్రామంలో ప్రజల మద్దతుతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో 10వ వార్డు మెంబర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... తనను ఆశీర్వదించి.. గెలిపిస్తే 10వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. వార్డులో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు పోతానన్నారు. 10వ వార్డు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తానని తెలిపారు. వార్డులో కనీస వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామంలో 10వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శాయ,శక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. వార్డు ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉంటూ సేవలందిస్తానని అన్నారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తామని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాన్ని, వార్డును అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. 10వ వార్డు ప్రజలంతా తనను ఆదరించాలన్నారు. కావున మీ అమూల్యమైన ఓటు గౌను గుర్తుకు వేసి తనను 10వ వార్డు మెంబర్ గా గెలిపించాలని ఓటర్లను వారు అభ్యర్థించారు.

## జవహర్ నగర్ -సోనియా గాంధీ పుట్టినరోజు విద్యార్థి దివస్

**నగర నిజం, జవహర్ నగర్, డిసెంబర్ 09:** సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం విద్యార్థులు చేసిన ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ ఉస్మాని యా యూనివర్సిటీలో విద్యార్థి దివస్ ను ఘనంగా నిర్వహిం చారు. మలిదశ తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుని రక్తదానం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల పోరాటమే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని విద్యార్థి నాయకులు పేర్కొన్నారు. ఒయూ జెఏసి రాష్ట్ర నాయకుడు డాక్టర్ గడ్డం శ్రీనివాస్ పాల్గొని విద్యార్థి ఉద్యమ ఉద్దేశాలు, సేవా




కార్యక్రమాల ప్రాధాన్యత గురించి సూచించారు. జై కాంగ్రెస్ నినాదాలతో కార్యక్రం ఉత్సాహభరితంగా సాగింది.

## అభివృద్ధిపై సోనియా రాహుల్ గాంధీ ప్రత్యేక దృష్టి

- కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం,డిసెంబర్ 09, (నగరనిజం)** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రత్యేక దృష్టి పెట్టారని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సోనియా గాంధీ 79, జన్మదినం సందర్భంగా తుక్కుగూడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర కళా దశాబ్దాల పోరాటాన్ని గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని కేఎల్ఆర్ కొనియాడారు. యువతీ యువకులు విద్యార్థులు ఉద్యమకారుల ఆత్మబలిదానాలను గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీకీ ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఎల్లవేళలా అందించాలన్నారు. తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వాహనతో ప్రపంచ స్థాయి పెట్టుబడు సంస్థలు రానున్నాయని కేఎల్ఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## పాలమాకుల్ ప్రజల ఆశీస్సులతో మరోసారి సర్పంచ్ పీఠం కైవసం

- కొడావత్ రవి నాయక్
- పాలమాకుల్ లో చివరి రోజున జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన రవి నాయక్
- కాంగ్రెస్ నేతలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన రవి నాయక్




**రాజేంద్రనగర్,డిసెంబర్ 9 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాలమాకుల ప్రజల ఆశీస్సులతో మరోసారి తాను సర్పంచ్ పీఠాన్ని కైవసం చేసుకోవడం ఖాయమని కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి కొడావత్ రవి నాయక్ విశ్వాసం ప్రకటించారు. ఎవరు ఎన్ని ఎత్తులు వేసినా సరే ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో తన విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా మంగళవారం నాడు కాంగ్రెస్ సీనియర్ నేతలు గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్, శ్రవణ్ గౌడ్, గుడాల కృష్ణయ్య గౌడ్, వై మురళీధర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, ఉమ్లా నాయక్, లాలూ నాయక్,నీళ్ల శ్రీధర్ గౌడ్, మహమ్మద్ జహంగీర్, జమీర్, ఇబ్రహీం తదితర కాంగ్రెస్ నేతలు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు సర్పంచ్ అభ్యర్థి రవి నాయక్. ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ పదవికి తనను ఎన్నుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో పాలమాకుల్ లో గ్రామపంచాయతీ భవన నిర్మాణం తో పాటు ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పన కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో గ్రామ సర్పంచ్ గా, ఎంపీటీసీ సభ్యుడిగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం తన వంతు కృషి చేసినట్లు ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తోందని రవి నాయక్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో అధికార పార్టీ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే పాలమాకుల్ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానని రవి నాయక్ ప్రకటించారు. మరోవైపు తన గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కాంగ్రెస్ నేతలు కార్యకర్తలతో పాటు ప్రజలందరికీ రవి నాయక్ కృతజ్ఞతలు చెప్పారు.

## ప్రజా సమస్యలపై పోరాడే... సీపీఐ(ఎం) అభ్యర్థులకే పట్టం కట్టాలి

- ధర్మన్నగూడ సర్పంచ్ అభ్యర్థి మండల సరిత గోపాలకృష్ణను ఆశీర్వదించండి
- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9 ( నగరనిజం ) :** నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య అన్నారు. మంగళవారం యాచారం మండలం ధర్మన్నగూడ గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ మద్దతుతో సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థి మండల సరిత గోపాలకృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థితో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనునిత్యం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ (ఎం) అభ్యర్థి మండల సరిత గోపాలకృష్ణను గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న వెంటనే స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం గ్రామ అభివృద్ధి కోసం పార్టీ పనిచేస్తుందని అన్నారు. ప్రజల మధ్యన ఉండి ప్రజల కోసం పని చేసే సీపీఎం అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అవకాశవాదుల ప్రోలోభాలకు ఓటర్లు లొంగద్దన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిని, కొట్లాడే వారికే పట్టం కట్టాలని కోరారు. కేవలం ఎన్నికలప్పుడు వచ్చే బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకుల జూట మాటలను నమ్మొద్దన్నారు. నిరంతరం ప్రజల కష్ట,సుఖాలలో పాలుపంచుకుంటున్న సీపీఐ(ఎం) నాయకులను ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లోని సమస్యలు, అభివృద్ధి సీపీఎం పార్టీతోనే సాధ్యమని చెప్పారు. సీపీఐ(ఎం) పార్టీ సర్పంచ్ అభ్యర్థి మండల సరిత గోపాలకృష్ణకు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రమేష్, శ్రీశైలం, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూకల్‌లో ద్విముఖ పోటీ



- చివరి రోజు హెూరాహెూరీగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థులు మల్లారెడ్డి, రాళ్ల బండి ఐలమ్మ
- గెలుపు తమదంటే తమదని ఎవరికి వారు ధీమా



**రాజేంద్రనగర్,డిసెంబర్ 9 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని జూకల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ద్విముఖ పోటీ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. సర్పంచ్ పదవిని దక్కించుకోవడానికి ఇరు పార్టీల అభ్యర్థులు జోరుగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి మంగళవారం నాడు చివరి రోజు కావడంతో సర్పంచ్ పదవికి పోటీపడుతున్న రాళ్ల బండి ఐలమ్మ తో పాటు మన్నే మల్లారెడ్డి పోటాపోటీగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎవరికి వారుగా బల ప్రదర్శనతో ఓటర్లను ఆకర్షించడానికి ప్రయత్నించారు. శంషాబాద్ మండలం లోని జూకల్ సర్పంచ్ పదవి ఈసారి జనరల్ స్థానంగా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ పదవి కోసం ఒకవైపు రాళ్ల బండి ఐలమ్మ, మరో వైపు మన్నె మల్లారెడ్డి (మాజీ ఉపసర్పంచ్) పోటీ పడుతున్నారు. రాళ్ల బండి ఐలమ్మకు జూకల్ మాజీ సర్పంచ్ ఏనుగు వేణు రెడ్డి కుటుంబం తో పాటు దివంగత మాజీ హెూం మంత్రి ఇంద్రారెడ్డి ప్రధానా అనుచరుడు ఏనుగు మదన్ మోహన్ రెడ్డి, శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి ఏనుగు మురళీధర్ రెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు రాళ్ల బండి ఐలమ్మను సర్పంచ్ గా గెలిపించుకోవడానికి వారు కృషి చేస్తున్నారు. దీంతో రాళ్ల బండి ఐలమ్మ మంగళవారం నాడు చివరి రోజు కావడంతో చాప కింద నీరులా ఆమె ఇంటింటికి వెళ్లి ఓట్ల కోసం అర్థించారు. జూకల్ మార్పు కోరుకునేవారు కత్తెర గుర్తుకు ఓటు వేసి ఒక్కసారి తనకు సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని ఐలమ్మ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

### జోరుగా మల్లారెడ్డి ప్రచారం... మల్లారెడ్డి కి మద్దతు ప్రకటించిన నేతలు

మరో జూకల్ సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్న మన్నె మల్లారెడ్డి మంగళవారం నాడు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా తనను గెలిపించాలని మల్లారెడ్డి జూకల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డికి జూకల్ మాజీ సర్పంచులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోడూరు నరసమ్మ, స్థానిక నేతలు పవన్ కుమార్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, కోడూరు సత్యానందం తదితర నేతలు పార్టీలకు అతీతంగా మల్లారెడ్డికి మద్దతు ప్రకటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. జూకల్ ప్రజలు తమ వెంటే ఉన్నారని, ఈసారి ఎన్నికల్లో తమకు అనుకూలంగా తీర్పు ఇస్తారని సర్పంచ్ అభ్యర్థి మల్లారెడ్డి తో పాటు స్థానిక నేతలు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోడూరు నర్సమ్మ, గోవర్ధన్ రెడ్డి, పవన్ కుమార్ గౌడ్, సత్యానందం, సిద్ధులు తదితర నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. జూకల్ గ్రామంలో ప్రస్తుతం 1460 మంది ఓటర్లు ఉన్నారు. అయితే సర్పంచ్ పదవికి నువ్వా నేనా అన్నట్లుగా అటు రాళ్ల బండి ఐలమ్మ, ఇటు మన్నే మల్లారెడ్డి ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో జూకల్ ప్రజలు ఇద్దరిలో ఎవరికి పట్టం కడతారు అన్నది ఆసక్తికరంగా మారింది.



## ' 2 ' వ వార్డులో కనీస వసతులు కల్పించేందుకు కృషి

- రాజకీయాలకు అతీతంగా వార్డు అభివృద్ధికి కృషి
- మాల్ గ్రామపంచాయతీ వార్డు మెంబర్ అభ్యర్థి పోలే జంగయ్య

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9 ( నగరనిజం ) :** ఐదేళ్ల కాలంలో 2వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని 2వ వార్డు మెంబర్ అభ్యర్థి పోలే జంగయ్య అన్నారు. యాచారం మండలం మాల్ గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో 2వ వార్డులో వార్డు మెంబర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోలే జంగయ్య మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనను ఆశీర్వదించి.. గెలిపిస్తే 2వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. వార్డులో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు పోతానన్నారు. 2వ వార్డు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తానని తెలిపారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామంలో 2వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శాయ,శక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిదుల సహకారంతో గ్రామాన్ని, వార్డును అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. తనను ఆశీర్వదించి గెలిపిస్తే 2వ వార్డులో గేనమోని పుల్లమ్మ ఇంటి ముందు ఉన్న సీసీ రోడ్డు తక్షణమే వేయిస్తానని హామీ ఇచ్చారు. కావున మీ అమూల్యమైన ఓటు వేసి తనను వార్డు సభ్యులుగా గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో శివ, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## రామానుజాపూర్‌లో లావణ్య దేవేందర్ సుడిగాలి ప్రచారం

- పార్టీలకు అతీతంగా లావణ్య దేవేందర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నేతలు
- కత్తెర గుర్తుకు ఓటు వేసి లావణ్య దేవేందర్ ను సర్పంచ్ గా ఎన్నుకోవాలని నేతల విజ్ఞప్తి



**రాజేంద్రనగర్,డిసెంబర్ 9 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని రామానుజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ అభ్యర్థి ముడావత్ లావణ్య దేవేందర్ సుడిగాలి ప్రచారం నిర్వహించారు. మంగళవారం నాడు ప్రచారానికి చివరి రోజు కావడంతో పార్టీలకు అతీతంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్తులతో కలిసి ఆమె మరోసారి ఇంటింటికి వెళ్లి ఓట్ల కోసం అభ్యర్థించారు. శంషాబాద్ మండలంలోని రామానుజాపూర్ సర్పంచ్ స్థానం ఈసారి ఎస్టీ మహిళ కు కేటాయించారు. దీంతో ఈ స్థానానికి ముడావత్ లావణ్య దేవేందర్ సర్పంచ్ గా పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన వివిధ పార్టీల నేతలు రాజకీయాలకు అతీతంగా లావణ్య దేవేందర్ కు మద్దతు ప్రకటించారు. ఈ నేపథ్యంలో గడిచిన ఐదు రోజులుగా లావణ్య దేవేందర్ గడప గడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ మేరకు మల్కారం సహకార బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ కొమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ తనయుడు ప్రకాష్ తదితర నేతలు కార్యకర్తలు పార్టీలకు అతీతంగా సర్పంచ్ అభ్యర్థి ముడావత్ లావణ్య దేవేందర్ నాయక్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు ప్రచారానికి చివరి రోజు కావడంతో స్థానిక నేతలు కొమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాధవరెడ్డి, ప్రకాష్ తదితర నేతలు లావణ్య దేవేందర్ కు మద్దతుగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఓటర్లను కలుసుకొని ఓట్ల కోసం ప్రాధేయపడ్డారు. ఈసారి ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి ఒక్కసారి తనకు సర్పంచ్ గా అవకాశం ఇస్తే ఐదేళ్లు సేవ చేస్తానని, రామానుజాపూర్ గ్రామాన్ని ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానని లావణ్య దేవేందర్ ప్రజలకు భరోసా ఇచ్చారు.



# నర్కూడలో త్రిముఖ పోటీ







- హెూరా హెూరీగా తలపడుతున్న ప్రధాన పార్టీల మద్దతుదారు అభ్యర్థులు
- త్రిముఖ పోటీలో విజయలక్ష్మి ఎవరిని వరించేనో....?

**ఉత్కంఠగా మారిన నర్కూడ సర్పంచ్ ఎన్నిక**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 9 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ గ్రామపంచాయతీ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. మూడు ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు హెూరా హెూరీగా తలపడుతుండడంతో ఇక్కడ త్రిముఖ పోటీ నెలకొంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు హెూరా హెూరీగా తలపడుతుండడంతో నర్కూడ గ్రామపంచాయతీ ఎన్నిక ఉత్కంఠ రేపుతోంది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామపంచాయతీ ఎన్నికపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుగా శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ సర్పంచ్ స్థానానికి బరిలో నిలబడగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత నానావల్ కుమార్ యాదవ్ భారతీయ జనతా పార్టీ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగారు.మరోవైపు నర్కూడ మాజీ సర్పంచ్, గులాబీ పార్టీ సీనియర్ నేత బూరుకుంట సతీష్ ఈసారి సర్పంచ్ ఎన్నికల బరిలో తన సతీమణి బూరుకుంట స్వాతిని ఎన్నికల బరిలో దింపి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. నర్కూడ గ్రామపంచాయతీలో దాదాపు 4000 మంది ఓటర్లు ఉన్నారు. అయితే ప్రస్తుతం సిట్టింగ్ ఉప సర్పంచ్ గా ఉన్న శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఎలాగైనా సరే సర్పంచ్ పీఠాన్ని అధిరోహించాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. మొదట ఆయన శంషాబాద్ జెడ్పిటీసీ స్థానానికి పోటీ చేయాలని భావిస్తూ వచ్చారు. ఈ మేరకు ఆయన చాలా రోజుల నుంచి తనకంటూ గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటూ వచ్చారు. అయితే అనూహ్య రీతిలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు ఆయన అనుచర వర్గం కాంగ్రెస్ పార్టీలో చేరడంతో గడ్డం శేఖర్ యాదవ్ ఆశలు తలకిందులయ్యాయి. శంషాబాద్ జెడ్పీ స్థానం నుంచి తన అనుచరుడైన ప్రస్తుత సెట్టింగ్ జెడ్పీటీసీ నీరటి తన్వి రాజు ముదిరాజ్ ను మరోసారి ఎన్నికల బరిలో దింపాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిర్వహించారు. దీంతో నీరటి తన్వి రాజు ముదిరాజ్, గడ్డం శేఖర్ యాదవ్ మధ్యన గట్టి పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇద్దరి మధ్యన రాజకీయ సయోధ్య కుదుర్చడం తో సమస్య సద్దుమణిగింది. గడ్డం శేఖర్ యాదవ్ ను సర్పంచ్ స్థానానికి బరిలో దింపి నీరటి తన్వి రాజు ముదిరాజ్ ను జెడ్పీటీసీ స్థానానికి పోటీ చేయించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిర్వహించారు.ఇందుకు ఇరు వర్గాల మధ్య రాజీ కుదరడంతో గడ్డం శేఖర్ యాదవ్ సర్పంచ్ స్థానానికి బరిలో దిగారు. దీంతో గడ్డం శేఖర్ యాదవ్ ను సర్పంచ్ గా గెలిపించుకోవాల్సిన బాధ్యత నీరటి తన్వి రాజు ముదిరాజ్ పై పడింది. ఈ నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నర్కూడ సర్పంచ్ పదవిని దక్కించుకోవడానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సారథ్యంలోని ఆయన అనుచర గణం వ్యూహ ప్రతి వ్యూహాలు రచిస్తోంది. గడ్డం శేఖర్ యాదవ్ ను గ్రామ సర్పంచ్ గా గెలిపించుకుంటే త్వరలో జరగబోయే ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపు నల్లేరు మీద నడక కాగలదని నీరటి తన్విరాజు ముదిరాజ్ వర్గం భావిస్తోంది. ఈ తరుణంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు ఆయన అనుచరులు మద్దతుగా నిలిచిన నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నర్కూడ సర్పంచ్ పదవికి డోకా లేదని గడ్డం శేఖర్ యాదవ్ భావిస్తున్నారు.ఇందుకోసం ఆయన సర్వ శక్తులు ఒడ్డుతున్నారు. ఇక భారతీయ జనతా పార్టీ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థిగా ఆ పార్టీ సీనియర్ నేత నానావల్ కుమార్ యాదవ్ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. సర్పంచ్ స్థానానికి బరిలో దిగాలని ఆ పార్టీ రాష్ట్ర నేత బుక్క వేణుగోపాల్ తోపాటు బీజేవైఎం శంషాబాద్ మండలం ఉపాధ్యక్షుడు కనకమామిడి కిట్టు భావిస్తూ వచ్చారు. అయితే సర్పంచ్ పదవికి ఎట్టి పరిస్థితుల్లోనూ తానే నిలబడతానని నానావల్ కుమార్ యాదవ్ కుండ బద్దలు కొట్టడంతో బుక్క వేణుగోపాల్ తో పాటు కనకమామిడి కిట్టు తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లుగా పరిశీలకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ భారతీయ జనతా పార్టీ మద్దతుదారుగా కుమార్ యాదవ్ ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ కృత నిశ్చయంతో ఉన్నారు. ఈ మేరకు కుమార్ యాదవ్ ను గ్రామ సర్పంచ్ గా గెలిపించుకోవడానికి బుక్క వేణుగోపాల్ వ్యూహ ప్రతి వ్యూహాలు రచిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కుమార్ యాదవ్ ను గెలిపించడం ద్వారా నర్కూడలో పై చేయి సాధించాలని బుక్క వేణుగోపాల్ వర్గం భావిస్తోంది. ఇక బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, నర్కూడ మాజీ సర్పంచ్ బూరుకుంట సతీష్ ఈసారి సర్పంచ్ పదవికి తన సతీమణి బూరుకుంట స్వాతిని ఎన్నికల బరిలో దింపారు. గతంలో స్థానిక సర్పంచ్ గానే కాకుండా శంషాబాద్ మండల్ జెడ్పీటీసీ సభ్యుడిగా పనిచేసిన అనుభవం ఉన్న సతీష్.... ఎట్టి పరిస్థితుల్లోనూ నర్కూడ గ్రామపంచాయతీపై గులాబీ జెండాను ఎగరేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. తాను సర్పంచ్ గా ఉన్న కాలంలో గ్రామ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టినందున ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో తమను ఆదరిస్తారని సతీష్ గట్టి విశ్వాసంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో జనరల్ స్థానంలో మిగతా పార్టీలు పురుషులను రంగంలోకి దింపితే సతీష్ మహిళా అభ్యర్థిగా తన సతీమణిని బరిలో దింపి అందరికీ సవాల్ విసిరారు. దీంతో నర్కూడ గ్రామపంచాయతీలో పంచాయతీ ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది. సర్పంచ్ పదవిని దక్కించుకోవడానికి అటు అధికార కాంగ్రెస్, ఇటు భారతీయ జనతా పార్టీతో పాటు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు పోటా పోటీగా ప్రయత్నాలు సాగిస్తుండడంతో ఇక్కడ పోటీ నువ్వా నేనా అన్నట్లుగా మారింది. దీంతో పోలింగ్ శాతం 90 శాతం దాటేలా కృషి చేయాలని మూడు పార్టీలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో డిసెంబర్ 11వ తేదీన జరిగే పోలింగ్ లో 1200 నుండి 1500 ఓట్లు సాధించడానికి ఎవరికి వారు ఎత్తులు వేస్తున్నారు.

**త్రిముఖ పోరులో హైటెక్ ప్రచారం**

నర్కూడ గ్రామ సర్పంచ్ పదవిని దక్కించుకోవడానికి అధికార కాంగ్రెస్ తోపాటు భారతీయ జనతా పార్టీ, బీఆర్ఎస్ పార్టీలు హెూరా హెూరీగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఓటర్లను ఆకర్షించడానికి మూడు పార్టీల అభ్యర్థులు హైటెక్ ప్రచారానికి తెరతీశారు. ఈ మేరకు గ్రామ ప్రధాన కూడళ్ల వద్ద భారీ స్క్రీన్లను ఏర్పాటు చేసి హైటెక్ ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో నర్కూడలో గ్రామపంచాయతీ పోరు రసవత్తరంగా మారినట్లుగా పరిశీలకులు భావిస్తున్నారు.

## యువనేత జొన్నాడ రాఘవేందర్‌ను సర్పంచ్‌గా ఎన్నుకోండి

- రాజకీయాలకు అతీతంగా యువతకు పట్టం కట్టాలని పిలుపునిచ్చిన కార్తీక్ రెడ్డి
- శంషాబాద్ (మం) ముచ్చింతల్ లో జొన్నాడ రాఘవేందర్ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి
- రాఘవేందర్ కు మద్దతు ప్రకటించిన మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి




**రాజేంద్రనగర్,డిసెంబర్ 9 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని ముచ్చింతల్ యువ నేత జొన్నాడ రాఘవేందర్ ను సర్పంచ్ గా ఎన్నుకోవాలని మాజీ హెూం మంత్రి సబితా ఇంద్రారెడ్డి తనయుడు, బీఆర్ఎస్ యువ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా విద్యావంతుడైన యువ నాయకుడు జొన్నాడ రాఘవేందర్ ను ప్రజలు ఆశీర్వదించాలని ఆయన సందేశం ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్ గ్రామంలో పర్యటించిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.... సర్పంచ్ అభ్యర్థి జొన్నాడ రాఘవేందర్ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన కార్తీక్ రెడ్డి....యువకులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. విద్యావంతుడు, యువ నాయకుడైన జొన్నాడ రాఘవేందర్ గ్రామ ప్రజలకు సేవ చేయడానికి సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తుండడం అభినందనీయమన్నారు. యువ నాయకుడు గ్రామ ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వస్తున్నందున పార్టీలకు అతీతంగా రాఘవేందర్ ను ఆశీర్వదించాలని పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముచ్చింతల ప్రజలకు పిలుపునిచ్చారు. ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఓటు హక్కును ప్రజలు సద్వినియోగం చేసుకొని సమర్థుడైన అభ్యర్థిని ఎన్నుకోవాలని కార్తీక్ రెడ్డి సూచించారు.

**రాఘవేందర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి**

ముచ్చింతల్ గ్రామ సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్న జొన్నాడ రాఘవేందర్ కు గ్రామ మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి సమర్థవంతుడైన యువ నేత జొన్నాడ రాఘవేందర్ ను గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలకు సేవ చేసే అన్ని అర్హతలు రాఘవేందర్ కు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో మహిళల హ్యాండ్ పర్స్ గుర్తుకు ఓటు వేసి జొన్నాడ రాఘవేందర్ ను సర్పంచ్ పదవికి ఎన్నుకోవాలని మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి, మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి తో కలిసి సర్పంచ్ అభ్యర్థి జొన్న రాఘవేందర్ గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా గ్రామానికి చెందిన పలువురు నేతలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## పెద్ద షాపూర్ లో దేవులపల్లి సునీత గౌడ్‌కు జై కొట్టిన స్వతంత్ర అభ్యర్థి

- సునీతకు మద్దతుగా సర్పంచ్ బరి నుంచి తప్పుకున్న కర్రే మీనా మహేష్
- మీనా మహేష్ కు కృతజ్ఞతలు తెలిపిన సునీత సత్యనారాయణ గౌడ్



**రాజేంద్రనగర్,డిసెంబర్ 9 (నగరనిజం ప్రతినిధి):** ప్రచార పర్వానికి తెరపడుతున్న వేళ రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ లో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. సర్పంచ్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన కర్రే మీనా మహేష్ కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ కు జై కొట్టారు. ఈ మేరకు సునీత సత్యనారాయణ గౌడ్ కు మద్దతుగా పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. మరోవైపు తనకు మద్దతుగా పోటీ నుంచి తప్పుకున్న సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి మీనా మహేష్ కు సునీత సత్యనారాయణ గౌడ్ కృతజ్ఞతలు చెప్పారు.




రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ సర్పంచ్ పదవి కోసం కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థిగా మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ సతీమణి దేవులపల్లి సునీత పోటీ చేస్తున్నారు. మరోవైపు అదే గ్రామానికి చెందిన కర్రె మీనా మహేష్ స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ పదవికి బరిలో నిలిచారు. అయితే తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు మంగ ళవారం నాటితో తెర పడడంతో బుజ్జగిం పుల పర్వం కొనసాగింది. ఈ నేపథ్యంలో పెద్ద షాపూర్ సర్పంచ్ స్థలానికి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన కర్రే మీనా మహేష్ కాంగ్రెస్ పద్ధతుదారు సర్పంచ్ అభ్యర్థి దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ కు మద్దతు ప్రకటించారు. ఈ మేరకు తాను పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ బరి నుంచి తప్పుకొని తలకు మద్దతు ప్రకటించిన కర్రే మీనా మహేష్ కు సునీత సత్యనారాయణ గౌడ్ కృతజ్ఞతలు చెప్పారు.

## ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

- ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప
- ఇబ్రహీంపట్నం టీఎస్ యూటీఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక
- అధ్యక్షులుగా సలువాల నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా జహీర్



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9 ( నగరనిజం ) :** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప డిమాండ్ చేశారు. మంగళవారం టీఎస్ యూటీఎఫ్ ఇబ్రహీంపట్నం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. మండల నూతన శాఖ అధ్యక్షులుగా సలువాల నర్సింహ, ప్రధాన కార్యదర్శి జహీర్, ఉపాధ్యక్షులుగా రవి, అరుణ, కోశాధికారిగా శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ గా కిరణ్ కుమార్, గోపాల్, విజయ్ కాంత్, బొందయ్య, సోషల్ మీడియా కన్వీనర్ గా శ్రీనివాస్, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ కన్వీనర్ గా భాగ్యశ్రీ, మండల కన్వీనర్ గా నరసింహ, రవీందర్, ఘాన్సీరామ్, లక్ష్మీనారాయణ, తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, కోశాధికారి జగన్నాథ్, కార్యదర్శి రామకృష్ణలు మాట్లాడుతూ... ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ సంఘం నిరంతరం పోరాడుతుంద న్నారు. నూతనం గా ఏర్పడ ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్య లను పరిష్కరించేలా పనిచేయాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యలపై యూటీఎఫ్ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. పెండింగులో ఉన్న ఉపాధ్యాయ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే పీఆర్సీని ప్రభుత్వం ప్రకటించాలన్నారు. ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల శాఖ అధ్యక్షులు సలువాల నర్సింహ మాట్లాడుతూ... ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. నాపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షులుగా ఎన్నుకున్న ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ బాధ్యులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



## మల్కారంలో నగర నిజం దినపత్రిక కథనం ప్రదర్శన

- ఎల్ఈడి స్క్రీన్ పై నగర నిజం కథనాన్ని ప్రదర్శించిన సర్పంచ్ అభ్యర్థి కొత్త యాదగిరి రెడ్డి
- ఆసక్తిగా తిలకించిన మల్కారం ప్రజలు
- ఆసక్తిగా తిలకించిన గ్రామ ప్రజలు



**రాజేంద్రనగర్,డిసెంబర్ 9 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మల్కారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొత్త యాదగిరిరెడ్డి నగర నిజం దినపత్రిక కథనాన్ని ఎల్ఈడి స్క్రీన్ పై ప్రదర్శించారు. ఈ మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కారం చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన భారీ ఎల్ఈడి స్క్రీన్ పై నగర నిజం దినపత్రికలో ప్రచురితమైన కథనాన్ని ప్రదర్శించారు. దీంతో గ్రామస్తులు ఎల్ఈడి స్క్రీన్ పై ప్రదర్శించిన దృశ్యాలను ఆసక్తిగా తిలకించారు. మల్కారం గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి కొత్త యాదగిరిరెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. దీనికి సంబంధించి "ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో మల్కారం రూపు రేఖలు మార్చేస్తా"అనే పతాక శీర్షికతో ఇటీవల నగర నిజం దినపత్రికలో వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. అయితే హైటెక్ హంగులతో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్న సర్పంచ్ అభ్యర్థి కొత్త యాదగిరిరెడ్డి నగర నిజం దినపత్రికలో ప్రచురితమైన ప్రత్యేక కథనాన్ని భారీ ఎల్ఈడి స్క్రీన్ పై ప్రదర్శిస్తూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. దీంతో మల్కారం చౌరస్తాలో ప్రజలు ఈ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు.

## ఘనంగా జవహర్ నగర్ -సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**నగర నిజం, జవహర్ నగర్, డిసెంబర్ 09:** తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను జవహర్ నగర్ లో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.జిహెచ్ఎంసి-జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కేకు కట్ చేసి సోనియా గాంధీ ఆరోగ్యం దీర్ఘాయుష్షు కోసం ఆకాంక్షించారు. అనంతరం ఓటు చోరీ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జవహర్ నగర్ పరిధిలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు సదానంద్, కోటేష్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ మహిళా కన్వీనర్ గండి సునీత, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లా వినయ్ కుమార్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు చింత విజయ, సేవాదళ్ అధ్యక్షుడు కాసోజు యాకచారి, బీసీ సెల్ అధ్యక్షుడు భాస్కర్ రావు, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు, బింగి సతీష్ గౌడ్ సహా అనేక మంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. సోనియా గాంధీ నాయకత్వం దేశ అభివృద్ధికి ఎంతో దోహదపడిందని నాయకులు గుర్తుచేసుకున్నారు. ఆమె ప్రజాసేవలో చిరకాలం కొనసాగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# మల్కారంలో కొత్త యాదగిరి రెడ్డి హైటెక్ ప్రచారం





- మల్కారం చౌరస్తా వద్ద ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటుచేసి హైటెక్ ప్రచారం
- బల ప్రదర్శనతో చివరి రోజు విస్తృతంగా ప్రచారం

**రాజేంద్రనగర్,డిసెంబర్ 9 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మల్కారం లో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న కొత్త యాదగిరిరెడ్డి వినూత్న రీతిలో హైటెక్ ప్రచారం నిర్వహించారు. ఓటర్లను ఆకర్షించడానికి మల్కారం చౌరస్తాలో భారీ ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసి గతంలో చేసిన అభివృద్ధి పనులు, గెలిపించాక చేసే అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజలను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మల్కారం సర్పంచ్ పదవి ఈసారి జనరల్ గా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత సిట్టింగ్ మాజీ సర్పంచ్ కొత్త మాధవి రెడ్డి భర్త అయిన కొత్త యాదగిరి రెడ్డి ఈసారి సర్పంచ్ బరిలో నిలిచారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న కొత్త యాదగిరిరెడ్డి ఓటర్లు ఆకర్షించడానికి వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారం కొనసాగించారు. గతంలో తన సతీమణి కొత్త మాధవి రెడ్డి సర్పంచ్ గా ఉన్నప్పుడు చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూనే ఈసారి ఎన్నికల్లో తాను సర్పంచ్ గా గెలిస్తే చేపట్టబోయే అభివృద్ధి పనులను ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తూ ఎల్ఈడి స్క్రీన్ ను ఏర్పాటు చేశారు. హైటెక్ ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకోవడానికి కొత్త యాదగిరి రెడ్డి ప్రయత్నాలు చేశారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులను తెలియజేస్తూ ఎల్ఈడి స్క్రీన్ ప్రచారం విశేషంగా ఆకట్టుకుంది. అయితే మంగళవారం నాడు ప్రచారానికి చివరి రోజు కావడంతో గ్రామంలో భారీ బల ప్రదర్శన చేపట్టారు కొత్త యాదగిరి రెడ్డి. ఈ మేరకు మాజీ సర్పంచులు అయినాల జగన్మోహన్ రెడ్డి, కొత్త మాధవి రెడ్డి, వెంకటేష్,మాజీ ఉప సర్పంచ్ లలిత జంగయ్య తదితర స్థానిక నేతలతో పాటు గ్రామస్తులతో కలిసి మల్కారం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపించాలని కొత్త యాదగిరిరెడ్డి మల్కారం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాను సర్పంచ్ గా ఎన్నికయ్యాక గ్రామంలో మొదట ప్రభుత్వ సివిల్ ఆస్పత్రి ఏర్పాటుతోపాటు అత్యవసర పరిస్థితుల్లో రోగులను తరలించడానికి అంబులెన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తానని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహాయ సహకారాలతో మల్కారం గ్రామాన్ని ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజలు ప్రలోభాలకు లొంగి తమ ఓటును దుర్వినియోగం చేసుకోకుండా విజ్ఞతతో ఆలోచించి పనిచేసేవారికి పట్టం కట్టాలని కొత్త యాదగిరి రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అయినాల జగన్ మోహన్ రెడ్డి, స్థానిక నేతలు లలిత జంగయ్య యాదవ్, కొత్త లింగారెడ్డి,అయినాల జైపాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శంషాబాద్ మాజీ కౌన్సిలర్ జీవై ప్రభాకర్ తదితర నేతలు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాచారంలో మళ్లీ గెలుపు నాదే

- చివరి రోజున కాచారంలో జోరుగా రామ్ గోపాల్ ఎన్నికల ప్రచారం
- సర్పంచ్ గా తనను మరోసారి ఆశీర్వదించాలని రామ్ గోపాల్ విజ్ఞప్తి





**రాజేంద్రనగర్,డిసెంబర్ 9 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో మరోసారి విజయం తనదేనని గ్రామ మాజీ సర్పంచ్, ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి పొగాకు రామ్ గోపాల్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఐదేళ్లపాటు ప్రజలకు తాను చేసిన సేవలను గుర్తుపెట్టుకుని ప్రజలు మరోసారి తనకు పట్టం కడతారని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. మంగళవారం నాడు ఎన్నికల ప్రచారం ముగింపు పర్వాన్ని పురస్కరించుకొని శంషాబాద్ మండలంలోని కాచారం లో సర్పంచ్ అభ్యర్థి పొగాకు రామ్ గోపాల్ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. గ్రామంలో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రామ్ గోపాల్.... గడిచిన 5 ఏళ్లుగా కాచారం గ్రామ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, ఇంటింటికి మంచినీరు వంటి అనేక మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని ఆయన వివరించారు. తాను చేసిన సేవలను దృష్టిలో పెట్టుకొని మరోసారి సర్పంచ్ గా అవకాశం కల్పించాలని రాంగోపాల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ గా తనకు మరోసారి అవకాశం కల్పిస్తే అండ్ వర్గాల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన పాటుపడతానని ప్రకటించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో గడిచిన ఐదేళ్లు కాచారం గ్రామ ప్రజలకు సేవ చేశారని ఆయన గుర్తు చేశారు. అయితే మరోసారి ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా తనకు అవకాశం ఇస్తే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో కాచారం గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని ఆయన ఓటర్లకు భరోసా ఇచ్చారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో స్థానిక నేతలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వండి

- పాలమాకుల్‌లో కోటేశ్వర్ గౌడ్ భారీ బల ప్రదర్శన
- చివరి రోజున జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన కోటేశ్వర్ గౌడ్




**రాజేంద్రనగర్,డిసెంబర్ 9 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాలమాకుల సమగ్ర అభివృద్ధి కోసం సర్పంచ్ గా తనకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ నేత, సర్పంచ్ అభ్యర్థి కట్కూరి కోటేశ్వర్ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. యువ నాయకుడిగా ప్రజలు తన సేవలను గుర్తుంచుకొని సర్పంచ్ గా సేవ చేసే అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు ఎన్నికల ప్రచారం చివరి రోజున రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాలమాకుల్‌లో భారీ బల ప్రదర్శన నిర్వహించారు సర్పంచ్ అభ్యర్థి కోటేశ్వర్ గౌడ్. వందలాది మందితో గ్రామంలో ఊరేగింపు చేపట్టిన కోటేశ్వర్ గౌడ్.... సర్పంచ్ గా ప్రజలకు సేవ చేసేందుకు తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రాధేయపడ్డారు. గ్రామంలోని వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించిన కోటేశ్వర్ గౌడ్..... ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.... పాలమాకుల చరిత్రలో ఎన్నో పార్టీలకు అవకాశం ఇచ్చారని, అయితే ఒక్కసారి కాంగ్రెస్ యువ నేతగా తనకు అవకాశం ఇవ్వాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ గా తనను గెలిపిస్తే పాలమాకుల్ సమగ్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని కోటేశ్వర్ గౌడ్ ప్రజలకు భరోసా ఇచ్చారు. గ్రామంలోని ప్రజలతో పాటు యువకుల మద్దతు తనకే ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పాలమాకుల ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని, పనిచేసేవారిని సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా ఎన్నుకోవాలని కోటేశ్వర్ గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బొబ్బిలి శేఖర్ ముదిరాజ్, బొబ్బిలి ఉమామహేశ్వర్ ముదిరాజ్, సుమన్ తదితర నేతలు కార్యకర్తలతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# మదనపల్లి సమగ్ర అభివృద్ధి కోసం ఒక్క అవకాశం ఇవ్వండి

- చివరి రోజున మదనపల్లిలో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన కృష్ణమోని మౌనిక ఆంజనేయులు
- ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని విజ్ఞప్తి



**రాజేంద్రనగర్,డిసెంబర్ 9 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మదనపల్లి గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం సర్పంచ్ గా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని సర్పంచ్ అభ్యర్థి కృష్ణమోని మౌనిక ఆంజనేయులు ముదిరాజ్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహిళా సర్పంచ్ గా తనకు అవకాశం ఇస్తే పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడతానని ఆమె భరోసా ఇచ్చారు. మంగళవారం నాడు ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా శంషాబాద్ మండలం లోని మదనపల్లిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు సర్పంచ్ అభ్యర్థి కృష్ణమోని మౌనిక ఆంజనేయులు ముదిరాజ్. ప్యానెల్ సభ్యులతోపాటు గ్రామస్తులతో కలిసి భారీ ఊరేగింపు నిర్వహించిన ఆమె.... చివరి ప్రయత్నంగా మరోసారి ఓటర్లను కలుసుకున్నారు. మదనపల్లి గ్రామంలో మౌలిక సదుపాయాలు కొరవడ్డాయని ఆమె గుర్తు చేశారు. ఒక మహిళగా తనకు గ్రామ సర్పంచ్ గా అవకాశమిస్తే మదనపల్లి రూపు రేఖలు మార్చేస్తానని కృష్ణమోని మౌనిక ఆంజనేయులు ముదిరాజ్ ప్రజలకు హామీ ఇచ్చారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండేలా రేషన్ షాపు ఏర్పాటు చేయిస్తానని భరోసా ఇచ్చారు. మదనపల్లి గ్రామ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఈ నేపథ్యంలో ఈసారి ఎన్నికల్లో ఖచ్చితంగా తనకు సర్పంచ్ గా అవకాశం కల్పిస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు సర్పంచ్ అభ్యర్థి కృష్ణమోని మౌనిక ఆంజనేయులు ముదిరాజ్. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్ ముదిరాజ్, స్థానిక నేతలు గోనెల నవీన్ కుమార్, గోనెల నరసింహ ముదిరాజ్, కృష్ణ కుమార్ ముదిరాజ్ అలియాస్ కిట్టు, కుమ్మరి వెంకటేష్,కృష్ణమోని రాజేష్,కృష్ణమోని వినోద్, గోపాల్, వడ్డే రవి, కట్ట వేణు, గోనెల సుజాత, చంద్రమణి, కట్ట అంజమ్మ, వారణాసి యాదమ్మ,కృష్ణమోని రేణుక, అనిల్ కుమార్, కాళిదాస్, నానియా, శ్రీనివాస్, కుమ్మరి నరసింహ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.





Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE